ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ: 04.12.2024 సమయం. 18.10 గంటలు

ముఖ్యాంశాలు

1. ఇందిరమ్మ ఇ ళ్ల నిర్మాణంలో లబ్దిదారుల ఎంపిక పారదర్శకంగా జరిగేలా మొబైల్ యాప్‌ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రేపు ప్రారంభిస్తారని మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తెలిపారు.
2. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ ఏడాది పాలనలో సాధించిన ఘనతల గురించి చెప్పకుండా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గత BRS ప్రభుత్వంపై విమర్శలు చేయడం సరికాదని BRS కార్యనిర్వాహక అధ్యక్షుడు తారకరామారావు అన్నారు.
3. రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వం వాటర్ టూరిజం , అడ్వెంచర్ క్రీడలను అభివృద్ధి చేస్తుంద ని పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు.
4. లగచెర్లలో ప్రభుత్వ అధికారులపై దాడికి సంబంధించి తనపై మోపిన కేసును కొట్టివేయాలని కోరుతూ బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌ను తెలంగాణ హైకోర్టు ఈరోజు కొట్టివేసింది.

పొంగులేటి

రాష్ట్రంలో అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇ ళ్లు నిర్మిస్తామని, లబ్ధిదారులను ఎంపిక చేసేందుకు ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేస్తోందని గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. లబ్దిదారుల ఎంపిక పారదర్శకంగా జరిగేలా ఎలాంటి అవినీతికి ఆస్కారం లేకుండా అర్హులను ఎంపిక చేసేందుకు రూపొందించిన మొబైల్ యాప్‌ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రేపు ప్రారంభిస్తారని మంత్రి ఈరోజు ఒక ప్రకటనలో తెలిపారు. దరఖాస్తు చేసుకున్న లబ్దిదారుల ఆదాయం , ప్రస్తుతం నివసిస్తున్న ఇంటి స్వరూపం ,

కుటుంబ సభ్యుల వివరాలు , ఇంటి నిర్మాణానికి సంబంధించిన భూమి వివరాలు తదితర అంశాలను యాప్ లో పొందుపరిచామని వివరించారు. అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇళ్లు నిర్మించేందుకు ప్రతి గ్రామం , వార్డులలో ఇప్పటికే ఇందిరమ్మ గృహ కమిటీలను ఏర్పాటు చేశామని తెలిపారు. ఇంటి నిర్మాణానికి అవసరమయ్యే 5 లక్షల రూపాయలను నేరుగా లబ్దిదారుని బ్యాంకు ఖాతాలో నాలుగు దశల్లో జమ చేస్తామని అన్నారు. మొదటి విడతలో భాగంగా ఈ ఏడాది నియోజకవర్గానికి 3500 నుంచి 4000 ఇండ్ల చొప్పున రాష్ట్ర వ్యాప్తంగా ఐదు లక్షల ఇండ్లను నిర్మించాలని లక్ష్యంగా పెట్టుకున్నామని మంత్రి వివరించారు.

పీఎస్

**KTR**

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ ఏడాది పాలనలో సాధించిన ఘనతల గురించి చెప్పకుండా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గత BRS ప్రభుత్వంపై విమర్శలు చేయడం సరికాదని BRS కార్యనిర్వాహక అధ్యక్షుడు తారకరామారావు అన్నారు. ఈ రోజు హైదరాబాద్ లోని BRS కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ , 2014లో తమ ప్రభుత్వం అధికారం చేపట్టినప్పుడు రాష్ట్ర ఆదాయంలో మిగులు 369 కోట్ల రూపాయలు ఉంటే.. దానిని 2023 నాటికి 5 వేల 944 కోట్ల రూపాయలకు పెంచామని , BRS అధినేత చంద్రశేఖర రావు నేతృత్వంలోని తమ ప్రభుత్వం అన్ని రంగాల్లోనూ సంపద సృష్టించేందుకు కృషి చేసిందని వివరించారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో సంపద పెంచడం లేదని , పెట్టుబడులు తీసుకురావడం లేదని విమర్శించారు. BRS నిర్మాణాత్మక ప్రతిపక్ష పాత్ర పోషిస్తోందని తారక రామారావు తెలిపారు.

MSM

**TOURISM:**

రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వం వాటర్ టూరిజం, అడ్వెంచర్ క్రీడలను అభివృద్ధి చేస్తుందని పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు. హైదరాబాద్‌లోని హుస్సేన్‌సాగర్‌లో అమరావతి బోటింగ్ క్లబ్ ఏర్పాటు చేసిన జలక్రీడలను మంత్రి ఈరోజు ప్రారంభించారు. టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ పటేల్ రమేష్ రెడ్డితో కలిసి మంత్రి జెట్ స్కీ రైడ్‌ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కృష్ణారావు మాట్లాడుతూ... తెలంగాణ పర్యాటక రంగానికి అపారమైన అవకాశాలు ఉన్నాయని తెలిపారు. ఇందుకు అందమైన ప్రకృతి దృశ్యాలు , పురాతన దేవాలయాలు , చారిత్రక ఆనవాళ్లు , నీటి వనరులను కీలక వనరులుగా పేర్కొన్నారు. గత పాలకులు పర్యాటక రంగాన్ని నిర్లక్ష్యం చేశారని హుస్సేన్ సాగర్‌ను పునరుద్ధరిస్తామన్న హామీని నెరవేర్చలేదని విమర్శించారు.

**PTC, HYD**

**GSEC:**

భారతదేశ సాంకేతిక రంగానికి ఒక మైలురాయి అభివృద్ధిలో భాగంగా, హైదరాబాద్‌లో గూగుల్ సేఫ్టీ ఇంజినీరింగ్ సెంటర్ GSEC ని నెలకొల్పనున్నట్లు Google LLC ప్రకటించింది. ఈ అత్యాధునిక సదుపాయం టోక్యో వెలుపల ఆసియా-పసిఫిక్ ప్రాంతంలో మొదటిది గా కాగా , ప్రపంచవ్యాప్తంగా ఐదవది గా ఉంది . GSEC సైబర్ భద్రతకు గ్లోబల్ హబ్‌గా మారనుంది , అధునాతన పరిశోధన , కృత్రిమ మేధాతో భద్రతా పరిష్కారాలు , వినూత్న ఆన్‌లైన్ భద్రతా ఉత్పత్తులపై దృష్టి సారిస్తుంది. వేలాది మంది ప్రత్యక్షం గా, పరోక్షం గా ఉపాధి అవకాశాలు పొందుతారు.

**PN**

**మంత్రి పొన్నం ప్రభాకర్**

కరీంనగర్ పట్టణంలో రవాణా , బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పర్యటించి పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తైన సందర్భంగా ప్రజా పాలన ప్రజా

విజయోత్సవాల్లో భాగంగా 9వ తేది వరకు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహిస్తుండడంతో కరీంనగర్ వెంకటేశ్వర స్వామి ని దర్శించుకొని ఆలయంలో మంత్రి ప్రత్యేక పూజలు చేశారు.

పిటిసి, కరీంనగర్

**LWE:**

గత ఐదేళ్లలో దేశంలో వామపక్ష తీవ్రవాద ముప్పు నుంచి 60 జిల్లాలు విముక్తి పొందాయని కేంద్ర ప్రభుత్వం తెలిపింది. ఈరోజు రాజ్యసభలో హోం శాఖ సహాయ మంత్రి నిత్యానంద్ రాయ్ మాట్లాడుతూ... వామపక్ష తీవ్రవాదాన్ని పరిష్కరించడానికి జాతీయ విధానం , కార్యాచరణ ప్రణాళికను దృఢంగా అమలు చేయడంతో , తీవ్రవాద హింస తగ్గిందని ఇతర ప్రాంతాలకు విస్తరించడం ఆగిందని, హోం శాఖ సహాయ మంత్రి నిత్యానంద్ రాయ్ తెలిపారు.

**NSD**

**ఎస్సీ వర్గీకరణ**

ఎస్సీ వర్గీకరణ అంశంపై ఏక సభ్య కమిషన్ చైర్మన్ జస్టిస్ షమీం అక్తర్ కూ ఈ రోజు సంగారెడ్డి జిల్లా పర్యటనలో పెద్ద సంఖ్యలో వినతులు వచ్చాయి. మాల మహానాడు సంఘం నాయకులు, విద్యార్థి సంఘాల నాయకులు ప్రతినిధులు తమ వినతి పత్రాలు అందజేశారు. జాతీయ, రాష్ట్ర మాల ఉపకులాల సంఘం సుప్రీంకోర్టు తీర్పును పున: పరిశీలించి రాజ్యాంగబద్ధమైన న్యాయం చేయాలని విన్నవించారు. ఎస్సీ వర్గీకరణ అంశంపై సుప్రీంకోర్టు ఇచ్చిన వివాదాస్పద తీర్పు పై కేసులు , సుప్రీంకోర్టు తీర్పులు విషయం ప్రస్తావిస్తూ... మాల సంఘాల నాయకులు కమిషన్ చైర్మన్కు విన్నవించారు.

**పిటిసి, సంగారెడ్డి**

**SURVEY:**

రాష్ట్ర ప్రభుత్వం 15 జిల్లాల్లో ఇంటింటికి సమగ్ర కుటుంబ సర్వేను 100 శాతం పూర్తి చేయడం ద్వారా గణనీయమైన మైలురాయిని సాధించింది. సామాజిక సాధికారతను ప్రోత్సహించడానికి, సమాజంలోని అన్ని వర్గాలకు సమాన అవకాశాలను అందించడానికి రూపొందించిన ఈ ప్రతిష్ఠాత్మక కార్యక్రమం దేశానికి ఒక నమూనాగా ప్రశంసలందుకుంటోంది. నవంబర్ 6న ప్రారంభించిన ఈ సర్వే ఇప్పటివరకు రాష్ట్రవ్యాప్తంగా 94.9 శాతం కుటుంబాల సమచారాన్ని అంటే కోటి పది లక్షల కుటుంబాల నుంచి కేవలం 27 రోజుల్లోనే సేకరించింది.

**DESK**

**కేంద్ర విపత్తు నిర్వహణ సంస్థ పర్యటన**

సూర్యాపేట జిల్లా హుజూ ర్ న గర్ , కోదాడ నియోజకవర్గ లలో సెప్టెంబర్ లో వచ్చిన వరద ముంపు ప్రాంతాలను కేంద్ర విపత్తు నిర్వహణ సంస్థ ప్రతినిధి ప్రదీప్ కుమార్ నేతృత్వంలో ని కేంద్ర విపత్తు నిర్వహణ అంచనా నిపుణుల బృందం ఈరోజు సందర్శించిం ది. కోదాడ నియోజకవర్గంలోని తొగడ్రాయి , హుజూర్నగర్ నియోజకవర్గంలోని బూరుగడ్డ , చౌటపల్లి, మఠంపల్లి ప్రాంతాలలో వరదల వల్ల కొట్టుకుపోయిన నీటి ట్యాంకులను, రోడ్లను బృందం పరిశీలించింది. హుజూ ర్ న గర్ నియోజకవర్గంలోని బూరుగడ్డ గ్రామంలో గల నల్లచెరువు ట్యాంకును, చౌటపల్లిలోని ఊర చెరువు ట్యాంకులు , మఠంపల్లి లోని మామిళ్ళ చెరువును బృందం పరిశీలించింది. వరదల వల్ల జరిగిన నష్టాన్ని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవర్ ఈ బృందం సభ్యులకు వివరించారు.

పిటిసి, సూర్యాపేట్

**HC:**

వికారాబాద్ జిల్లా లగచెర్లలో ప్రభుత్వ అధికారులపై దాడికి సంబంధించి తనపై మోపిన కేసును కొట్టివేయాలని కోరుతూ బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి దాఖలు చేసిన పిటిషన్ను తెలంగాణ హైకోర్టు ఈరోజు కొట్టివేసింది. దిగువ కోర్టు ఆదేశాలను రద్దు

చేయాలంటూ నరేందర్‌రెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌ను కొట్టివేస్తూ గతవారం నాటి ఉత్తర్వులను రిజర్వ్ లో ఉంచిన జస్టిస్ కె లక్ష్మణ్ అధ్యక్షతన గల ధర్మాసనం ఈరోజు తీర్పును వెలువరించింది. అయితే, భారత రాష్ట్ర సమితి నాయకుడి బెయిల్ పిటిషన్‌ను మెరిట్‌ల ఆధారంగా పరిగణించాలని దిగువ కోర్టును ఆదేశించారు.

PN

ACB:

తెలంగాణ వ్యాప్తంగా ఆర్టీఏ చెక్‌పోస్టులపై అవినీతి నిరోధక శాఖ ఇవాళ ఆకస్మిక సోదాలు జరిపింది. ఆదిలాబాద్ లోని భోరజ్ చెక్ పోస్ట్ , నల్గొండ జిల్లా విష్ణుపురం చెక్ పోస్ట్ , గద్వాల్ జిల్లా అలంపూర్ చెక్ పోస్ట్ లలో ఏడు ఏసీబీ బృందాలు సోదాలు నిర్వహించాయి. ఈ ఆపరేషన్‌లో లెక్కల్లో చూపని మొత్తం 1.78 లక్షల రూపాయల నగదు స్వాధీనం చేసుకున్నారు. నగదుతో పాటు పలుచోట్ల అక్రమాలు జరిగినట్లు అధికారులు గుర్తించారు.

PTCs

EARTHQUAKE:

రాష్ట్రంలో ములుగు ప్రాంతంలో ఈ ఉదయం 7.27 గంటలకు , 5.3 తీవ్రతతో భూకంపం సంభవించింది. మేడారం సమీపంలో భూమిలో 40 కిలోమీటర్ల లోతులో భూకంప కేంద్రం ఉన్నట్లు అధికారులు గుర్తించారు. ఇది హైదరాబాద్‌కు వాయువ్యంగా సుమారు 218 కిలోమీటర్లు, విజయవాడకు ఉత్తరాన 212 కిలోమీటర్ల దూరంలో ఉంది. భూకంపం కేంద్రం గోదావరి ఫాల్ట్ సిస్టమ్ దాని పరిసర ప్రాంతాలకు మాత్రమే పరిమిత మైంది. ఈ ప్రాంతంలో గతంలో అనేక భూకంపాలు సంభవించాయి.

PTC, MULUGU

**ALL INDIA RADIO : HYDERABAD**

**REGIONAL NEWS BULLETIN 4$^{TH}$ DEC, 2024**

**SDP:HR (Released at 16:37) PAGE NO: 01**

**<u>GSEC:</u>** In a landmark development for India’s tech sector, Google LLC has announced plans to establish Google Safety Engineering Centre (GSEC) in Hyderabad. This state-of-the-art facility will be the first of its kind in the Asia-Pacific region outside Tokyo and only the fifth globally. The GSEC is set to become a global hub for cyber security, focusing on advanced research, AI driven security solutions and innovative online safety products. It is expected to play a transformative role in strengthening India’s cyber security capabilities while generating thousands of direct and indirect employment opportunities. The state government made a strong case during Chief minister’s visit to Google’s global headquarters in August this year. PN 10

**<u>ACB:</u>** In a significant operation, the Anti-Corruption Bureau (ACB) conducted surprise raids on RTA check posts across Telangana today. The raids were carried out at Bhoraj Check Post (Adilabad), Vishnupuram Check Post (Nalgonda), and Alampur Check Post (Gadwal) by seven ACB teams. During the operation, unaccounted cash totalling 1.78 lakh rupees was seized. In addition to the cash, multiple irregularities were uncovered at the sites by the officials. The ACB confirmed that a comprehensive report would be submitted to the government, recommending action against officials found involved in misconduct. The surprise checks aim to curb corruption and ensure transparency in public services. PTCs9

**<u>TOURISM:</u>** The State government will develop water tourism and adventure sports across the State. This was announced by Tourism and Culture Minister Jupally Krishna Rao. The Minister inaugurated new water sports facilities set up by the Amaravati Boating Club at Hussain Sagar in Hyderabad today. The Minister Jupally took a jet ski ride along with joining Tourism Development Corporation Chairman Patel Ramesh Reddy marking the beginning of the initiative. Speaking at the event, the Minister highlighted Telangana’s vast potential for tourism, citing its beautiful landscapes, ancient temples, historical landmarks, and water resources as key assets. He criticized past administrations for neglecting tourism and failing to fulfill promises about revitalizing Hussain Sagar. Tourists visiting Hussain Sagar can now enjoy activities such as jet skiing, kayaking, jet attack water rides and water rollers among other activities. PTC/HYD 12

**ALL INDIA RADIO : HYDERABAD**

**REGIONAL NEWS BULLETIN 4$^{TH}$ DEC, 2024**

**TRIBUTES:** Chief Minister Revanth Reddy paid tributes to former Chief Minister Rosaiah on his third death anniversary today. Speaking at a program organized at HICC, Madhapur in Hyderabad Chief Minister lauded Rosaiah's discipline, statesmanship, and decades-long contribution to public service. He credited Rosaiah's financial stewardship as a Finance Minister of undivided Andhra Pradesh giving Telangana a surplus budget of 16,000 crore rupees at the time of its formation. Chief Minister said in over 50 years of public service Rosaiah excelled as Chief Minister, Governor, and in various capacities. He announced the installation of a statue of Rosaiah in Hyderabad on behalf of the State government, describing it as a symbol of inspiration for society. PN 10

**KVBR:** Chief Minister Revanth Reddy today participated in forestry programme organised by the Telangana Forest Department at Kotla Vijayabhaskar Reddy (KVBR) Botanical Garden, Kothaguda in Hitec city, as part of the "Praja Palana-Praja Vijayotsavam "celebrations. During the event, the Chief Minister laid the foundation stone and inaugurated several development initiatives aimed at enhancing ecological and tourism infrastructure in the State. He laid the foundation stone for the Forest and Eco-Tourism Development Office and the launch of a Plant Introduction Field to promote biodiversity. The Chief Minister also virtually inaugurated the Kothagudem-Palvancha Divisional Manager Office Complex and the Sathupalli Divisional Manager Office Complex. A virtual wildlife safari and an AR/VR building were also unveiled to boost eco-tourism and provide immersive experiences of Telangana's rich wildlife heritage. MIDDAY 12

**SURVEY:** The State government has achieved a significant milestone by completing 100 per cent of its comprehensive house-to-house family survey in 15 districts. This ambitious initiative, designed to promote social empowerment and provide equal opportunities to all sections of society, is being hailed as a model for the Nation. Launched on November 6, the survey has so far covered 94.9 per cent of households Statewide, successfully enumerating over one crore ten lakh families in just 27 days. Among the State's 33 districts, 15 districts, including Mulugu, Narayanpet, Rajanna Sircilla, Jangaon, Khammam, Nalgonda, and others achieved 100 per cent survey completion yesterday. DESK 9

**ALL INDIA RADIO : HYDERABAD**

**REGIONAL NEWS BULLETIN 4TH DEC, 2024**

**SDP:HR (Released at 17:10) PAGE NO: 03**

**GOVERNOR:** Governor Jishnu Dev Varma visited the Mahila Dakshata Samithi (MDS) Educational Institutions. Speaking on the occasion, Jishnu Dev Varma said

the Samithi Institutions has been making a remarkable impact on the lives of girls from rural and economically disadvantaged backgrounds, empowering them through education and holistic development. He said the organization's initiatives, such as Suman Nilayam hostel and other educational institutions foster confidence, resilience, and self-reliance. PN 7

**EARTHQUAKE:** An earthquake of 5.3 magnitude hit Mulugu region, Telangana at 7.27 am today, with its epicenter somewhere near Medaram and a focal depth of 40 kilometers, which as located approximately 218 kilometers to the Northwest of Hyderabad and 212 km to the north of Vijayawada. The epicenter location of the earthquake was confined to Godavari fault system and its vicinity where several earthquakes in the past happened. The earthquakes are classified as moderate when the magnitude varies between 5.0 and 6.9 on the Richter's scale. PTC/MULUGU 8

**LWE:** The government has said that 60 districts have been freed from the menace of Left Wing Extremism (LWE) in the country during the last five years. In a written reply in the Rajya Sabha today, Minister of State for Home Nityanand Rai said that following the resolute implementation of the National Policy and Action Plan to address LWE, the scenario has improved significantly both in terms of reduced violence and constriction of its geographical spread. The Minister said the number of LWE related violent incidents have come down by 73 per cent in comparison to 2010. NSD 8

**HC:** Telangana High Court today dismissed BRS former MLA Patnam Narender Reddy's petition, seeking the quashing of the case against him relating to the attack on government officials at Lagacherla in Vikarabad district. The High Court, which had last week reserved its orders and pronounced the judgement today by dismissing the petition of Narender Reddy to quash the orders of a lower court. Justice K Lakshman, however, asked the lower court to consider the bail petition of the Bharat Rashtra Samithi (BRS) leader on the basis of merits.PN 7



**HYDRAA:** The Hyderabad Disaster Response and Asset Protection Agency - HYDRAA- stated that it will introduce a Complaints Day every Monday starting in January 2025 to take public issues like encroachments on ponds, canals, and parks. In a statement released today, the HYDRAA Commissioner Ranganath said sessions will be held at Buddha Bhavan, with senior officials available to resolve complaints. The State government also released 50 crore rupees to HYDRAA for

establishment of offices, purchases of vehicles and payments of bills related to demolitions and others he added. PN 8

**PONGULETI:** . To ensure transparency in beneficiary selection of Indiramma houses, the State government has developed a mobile application giving no scope to corruption and political interference. This app will be launched by Chief Minister Revanth Reddy tomorrow at a function. The App will collect data on the financial status of applicants, current housing conditions, family details and land availability for construction. Additionally, Indiramma House Committees have been formed in every village and ward to oversee the project locally. Under the scheme, financial assistance of 5 lakh rupees will be provided for each house. Minister for Revenue& Housing Ponguleti Srinivas Reddy, in a statement today said that groundwork for this landmark scheme has been expedited. In the first phase, five lakh houses will be built this year, with an allocation of 3,500 to 4,000 houses per constituency he noted. PN 12

**HEADLINES**

1. To ensure transparency in beneficiary selection of Indiramma houses, the State government develops a mobile application.
2. The Union government says 60 districts have been freed from the menace of Left Wing Extremism (LWE) in the country during the last five years.
3. The State government to develop water tourism and adventure sports across the State.
4. Telangana High Court dismisses BRS former MLA Patnam Narender Reddy’s petition, seeking quashing of the case against him relating to the attack on government officials at Lagacherla in Vikarabad district.

**ORDER** – PONGULETI –LWE – TOURISM - KVBR – GOVERNOR -
**BREAK** - SURVEY - EARTHQUAKE – HC – TRIBUTES- HYDRAA- ACB — GSEC - OTHER ITEMS IF ANY...